క్లుప్తంగా

జడ్జి తిరుమలరావుకు ఘనసత్కారం

నందిగామ: బదిలీపై వెళ్తున్న పట్టణ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.తిరుమలరావును స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా న్యాయమూర్తులు వి.శ్రీనివాసరావు, లక్ష్మీరాజ్యం, రియాజ్ హాజరయ్యారు. జడ్జి తిరుమలరావు సేవలను వారు కొనియాడారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ



నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వర నగర్ అయ్యప్పస్వామి వారి ఆలయంలో కార్తీక మాసం బుధవారం నేపథ్యంలో విశేష పూజలు జరిగాయి. వేకువ జామునే స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో నిత్యాన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రి సమయంలో ఆలయంలోని 18మెట్ల ఏకశిల వద్ద కేరళ సాంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన ఈ కార్యక్రమంలో మాలదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కేడీసీసీబీ సేవలపై కళాజాత

కంచికచర్ల : మండలంలోని గండేపల్లి, వేమలపల్లి, మోగులూరు, చెవిటికల్లు గ్రామాల్లో కీర్తన కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కేడీసీసీ బ్యాంకు సేవలపై కళాజాత నిర్వహించారు. కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారుల బృంద నాయకులు తిరుపతిరావు, విజయకుమార్‌లు కళారూపాల ద్వారా బ్యాంకు ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఆయా సొసైటీల చైర్‌పర్సన్లు మట్టా శ్రీనివాసరెడ్డి, కోదాటి రామకృష్ణ, బండి జానకిరామరావు, మంగిశెట్టి పుల్లారావు,కార్యదర్శులు,రైతులు పాల్గొన్నారు.

వార్షిక అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

గండేపల్లి(కంచికచర్ల) : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని మెరుగైన వసతులు కల్పిస్తోందని గండేపల్లి సర్పంచి బొక్కా రవికుమార్ తెలిపారు. మండలంలోని గండేపల్లి సచివాలయంలో బుధవారం పాఠశాలల వార్షిక అభివృద్ధి ప్రణాళిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాలల అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు. ఉప సర్పంచి బీ సుబ్బారావు, జిల్లా పరిషత్, ఎంపీపీ స్కూల్స్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వివేకానంద, మేరుగ రామారావు, పంచాయతీ కార్యదర్శి జిల్లేపల్లి రత్నాకర్, పీఎంసీ కమిటీ చైర్మన్, ఏఎన్‌ఎం శిరీష, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై శిక్షణ

నందిగామ: కులగణన సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం సిబ్బందికి సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశంలో బుధవారం కులగణ సర్వేకు సంబంధించి సచివాలయ సిబ్బందికి ప్రత్యేక శిక్షణనిచ్చారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి వారం రోజుల పాటు కులగణన సర్వే నిర్వహించడంతోపాటు సంబంధిత వివరాలను వెంటనే మొబైల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు, జీవన ప్రమాణాలు తెలుసుకోవడానికి మాత్రమే కులగన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు 15మంది ఎంపిక

చిల్లకల్లు(జగ్గయ్యపేట): కర్నూలులో గురువారం నుంచి నిర్వహించనున్న 67వ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు చిల్లకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రదానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. అండర్‌-17 విభాగానికి 12మంది విద్యార్థులు, అండర్‌-19 విభాగానికి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని వివరించారు. పీఈటీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోటీలకు వెళ్తున్న విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

హైకోర్టు బార్ కౌన్సిల్ చైర్మన్‌కు సత్కారం

నందిగామ: ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు బుధవారం నందిగామ బార్ అసోసియేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్ తరఫున న్యాయవాదులు ఆయనను ఘనంగా సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు, కార్యదర్శి ప్రకాష్, న్యాయవాదులు భాస్కరరావు, మట్టా ప్రసాద్, బొందలపాటి రామకృష్ణ, సాంబశివరావు, ఎక్కిరాల హనుమంతరావు, కొమ్మినేని మహేశ్వరరావు, కిరణ్ కుమార్, షేక్ ఆజాద్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న



పెద్దాపురంలో మాట్లాడుతున్న నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



మాగల్లు మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

వీరులపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంస్కరణలు చేపట్టి పాలనలో తనదైన ముద్ర వేశారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. మండలంలోని పెద్దాపురంలో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామసచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ కోటేరు మల్లీశ్వరి, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, ఉప సర్పంచ్ బవిరిశెట్టి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్, మాజీ చైర్మన్ కోటేరు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాగల్లులో..

నందిగామ: సంక్షేమ పథకాల కింద ప్రతి గ్రామానికి కోట్లాది రూపాయల నిధులు అందిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కొనియాడారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, నందిగామ మండల పరిధిలోని మాగల్లు గ్రామంలో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయభాను మాట్లాడుతూ మాగల్లులో సంక్షేమ పథకాల ద్వారా రూ.30 కోట్ల నిధులు లబ్ధిదారులకు అందినట్లు చెప్పారు. అనంతరం జలజీవన్ మిషన్ నిధులు రూ.1.40 కోట్లతో చేపట్టిన పనులను ఆయన ప్రారంభించారు. కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సర్పంచ్ గుంటి ఆశాజ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు కె.శోభారాణి, నాయకులు రేఖా వెంకటేశ్వరరావు, దేవినేని రామారావు, మేడా కోటేశ్వరరావు, లగడపాటి వీరయ్య, వెనకాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం..

పెనుగంచిప్రోలు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ విప్లవం సృష్టిస్తున్నారని ఎంపీపీ మార్కపూడి గాంధీ పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు సచివాలయ పరిధిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీతోపాటు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిని తెలియజేసే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు బత్తుల వెంకటనర్సు, రంగిశెట్టి దుర్గాప్రసాద్, మల్లెబోయిన సైదులు, రమణ, బెజవాడ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

అన్నవరం(జగ్గయ్యపేట): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సామాజికన్యాయం జరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్ షయ్యద్ షాఉద్దీన్, మండల యూత్ కన్వీనర్ బజారు సాయి, సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కోటయ్య, గ్రామపార్టీ కన్వీనర్ శివపాదం, చారుగుండ్ల కళావతి, గూడాటి కృష్ణ, భద్రం, ధారావత్ శ్రీను, కార్యదర్శి శివాజీ పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ టౌన్: రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. సంక్షేమ పథకాలు ప్రజల ఇళ్ల ముంగిటే అందించాలన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ఒకటి, రెండు వార్డుల పరిధిలోని ఒకటో సచివాలయం, చందర్లపాడు మండలం పొక్కునూరులో బుధవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా సచివాలయాలలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అనితర కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో మూడు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న టీడీపీ చేయలేని అభివృద్ధిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నాలుగున్నరేళ్లలో చేసి చూపించారని గుర్తుచేశారు. ప్రజలకు మంచి చేయాలనే తలంపుతో రాజకీయాలలోకి వచ్చామని ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా నియోజకవర్గ ప్రజలకు చేయాల్సిన మంచిని చేసి తీరుతామని స్పష్టం చేశారు. అనంతరం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్లు పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మి, కౌన్సిలర్ తానూరి రాము, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ కొమ్మినేని విజయలక్ష్మి, నాయకులు కొమ్మినేని మహేంద్ర, కరి రవీంద్ర, పాములపాటి రమేష్, గుడివాడ సాంబశివరావు పాల్గొన్నారు.



పెండ్యాలలో డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు, నాయకులు

ప్రతి ఇంటికి సంక్షేమం ..

కన్నెవీడు (వత్సవాయి) : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అండగా నిలబడుతున్నారని ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్ తెలిపారు. కన్నెవీడులో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా సంక్షేమ పథకాల ద్వారా గ్రామానికి రూ.21కోట్ల లబ్ధి చేకూరినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి, సర్పంచ్ చావా దుర్గారాణి, ఎంపీటీసీ ఎల్ లక్ష్మి, కార్యదర్శి వై.పద్మ పాల్గొన్నారు.

పెండ్యాలలో రూ.32.81కోట్ల లబ్ధి

పెండ్యాల(కంచికచర్ల) : రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు మరిన్ని మేలు జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అధికారం ఇచ్చి ఆశీర్వదించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని పెండ్యాలలో బుధవారం రాత్రి ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో పెండ్యాల సచివాలయ-1 పరిధిలోని ప్రజలకు రూ.32.81కోట్ల మేర లబ్ధిచేకూరిందని వివరించారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, పార్టీ మండల కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, ఎంపీటీసీసభ్యుడు షేక్ బడేహజరత్, ఏఎంసీ డైరెక్టర్ షేక్ చాన్‌బహుదూర్, కోదాటి రామకృష్ణ, షేక్ గౌస్, పీర్‌సామియా, షేక్ ఫయాంపాషా, ఆదినారాయణ, నరసింహారావు, వేల్పుల రమేష్, ఎంపీడీవో కె.శిల్ప, కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాజకీయం వద్దు

ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్ : ప్రతి విషయంలో రాజకీయం తగదని..రాజకీయాలను పక్కనపెట్టి జగ్గయ్యపేట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషిచేద్దామని, అందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ప్రస్తుత కౌన్సిల్ ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ రాజకీయాల్లో ఎవరూ పదవుల్లో శాశ్వతంగా ఉండరన్నారు. మనం చేసిన అభివృద్ధి, మంచి పనులు మాత్రమే శాశ్వతమని పేర్కొంటూ వాటిని మాత్రమే ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. రూ.14కోట్లతో చిల్లకల్లు–పేట నాలుగు లేన్ల రోడ్డు, రూ.3కోట్లతో ఆస్పత్రి అభివృద్ధి, 30 పడకల నుంచి 50 పడకలకు పెంపు, పట్టణంలో రూ.1.90కోట్లతో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు, రూ.2.50కోట్లతో టీటీడీ కల్యాణ మండపం, రూ.కోటితో హైవే బస్టాండ్, రూ.3.50కోట్లతో చెరువు అభివృద్ధి, రూ.75లక్షలతో షాదీఖానా, 50లక్షలతో టౌన్‌హాల్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. కొందరు కోర్టులను ఆశ్రయిస్తూ ఆటంకాలు సృష్టిస్తున్నారని, ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా జగ్గయ్యపేట అభివృద్ధి ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

రెండేళ్లలో రూ.27.27కోట్ల పనులు..

మున్సిపల్‌చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ తమ కౌన్సిల్ ఏర్పడిన రెండేళ్ల కాలంలో రూ.27.27కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కౌన్సిల్ సమావేశంలో పారిశుధ్యం విషయంపై పాలక, ప్రతిపక్ష సభ్యులు అధికారులపై విరుచుకుపడిన నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని సారించాలని కమిషనర్‌కు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదులు రాకుండా చూడాలని కోరారు. పనులు చేపట్టని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ వట్టెం మనోహర్ కోరగా, అలాంటి వారిని గుర్తించి నోటీసులు ఇవ్వాలని కమిషనర్ సీహెచ్.నాగమల్లేశ్వరరావును చైర్మన్ ఆదేశించారు. ఎజెండాలోని అంశాలను ఆమోదించారు. వైస్‌చైర్మన్ హఫీజున్నీసా, కౌన్సిలర్లు పందుల రోశయ్య, కె.రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, సుందరమ్మ, జి.వెంకట్రావు, వెంకట్, నరసింహారావు, గీతారాణి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



పేట కౌన్సిల్ హాలులో కేక్ కట్ చేస్తున్న విప్ సామినేని ఉదయభాను, చైర్మన్ రాఘవేంద్ర, కౌన్సిలర్లు

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలోని వలంటీర్ల వ్యవస్థ వైపు దేశమంతా చూడటం గర్వంగా ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక ఉక్కు కళావేదిక(టౌన్‌హాల్)లో జగ్గయ్యపేట పట్టణ వలంటీర్లతో ఎమ్మెల్యే ఉదయభాను బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ దేశంలోనే గొప్ప వ్యవస్థగా రూపుదిద్దుకుందన్నారు. లాభాపేక్షతో కాకుండా సేవే పరమావధిగా వలంటీర్లు పనిచేస్తున్నారని కొనియాడారు. జగ్గయ్యపేటలో నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని వలంటీర్లకు సూచించారు. రానున్న రోజుల్లో వలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుందని, ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు మరింతగా చేరవేయాలని కోరారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు రంగాపురం రాఘవేంద్ర, తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, సచివాలయాల పట్టణ కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, పార్టీ పట్టణ మైనార్టీ విభాగం, ఎస్టీ సెల్, కార్మిక విభాగాల అధ్యక్షులు షేక్ మొహిద్దీన్, బద్దూ నాయక్, గోగుల వెంకయ్య, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, నాయకులు తన్నీరు నాగేంద్ర, చంద్రమౌళి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

మహిళా అభ్యున్నతికి జగనన్న కృషి

వత్సవాయి : మహిళా సాధికారతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. వత్సవాయిలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉదయభాను మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పురుషులతోపాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రతి ఇంట్లో మహిళలకు ప్రాధాన్యత పెరగడానికి కారణం ప్రభుత్వం ఆయా పథకాల్లో మహిళలకు ప్రాధాన్యమివ్వడమేనన్నారు. నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న ప్రతి పథకం మహిళల అభ్యున్నతికి కోసం ప్రవేశపెట్టిందేనని గుర్తుచేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లాల్సిన బాధ్యత సభ్యులపై ఉందని సూచించారు. అనంతరం ఉదయభానును సమాఖ్య సభ్యులు సన్మానించారు.కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష, సర్పంచ్ భూక్యా సీతమ్మ, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, భూక్యా రాజానాయక్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఉదయభానును సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, మహిళా సమాఖ్య సభ్యులు

వైఎస్సార్ సీపీలో చేరికలు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనాదక్షతకు నియోజకవర్గంలో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ తెలిపారు. పట్టణంలోని ఏడో వార్డులోని సిద్దార్థ్ నగర్‌కు చెందిన 20 మంది యువత స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో బుధవారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నంద్రు ప్రియాన్‌తోపాటు పార్టీలో చేరిన వారికి అరుణకుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వార్డు ఇన్‌చార్జి మాడుగుల మనోహర్, నాయకులు బెజవాడ రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్సీ అరుణకుమార్

ముసురు ముప్పు తప్పేనా?



జుజ్జూరులో పట్టలతో కప్పి ఉంచిన మొక్కజొన్నలు



పెనుగంచిప్రోలులో చేపట్టిన వరికోతలు

పెనుగంచిప్రోలు : అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా ఆకాశంలో నల్లనిమబ్బులు కమ్ముకోవడం వరిరైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అక్కడక్కడా చిరుజల్లులు పడుతుండటంతో ముసురుపడుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెనుగంచిప్రోలు, వత్సవాయి, జగ్గయ్యపేట మండలాల్లో సుమారు 6వేల ఎకరాల్లో వరిపంట సాగు చేశారు. పంట ప్రస్తుతం కోత దశకు చేరుకుంది. ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల వరి పంట నేలవాలగా, మళ్లీ వర్షాలు పడితే గింజ మొత్తం రాలిపోయి నష్టపోతామని రైతులు చెబుతున్నారు. కొందరు ధైర్యంతో యంత్రాల సాయంతో కోతలు చేపడుతున్నారు. వాతావరణం పూటపూటకి మారుతుండటంతో కోసిన ధాన్యాన్ని కాపాడుకోవటానికి రైతులకు అవస్థలు తప్పడం లేదు. ఈ ముసురు తప్పితే పంట చేతికందుతుందని రైతులు చెబుతున్నారు.

వీరులపాడు మండలంలో

వీరులపాడు: మండలంలో బుధవారం మధ్యాహ్నం వరకు భానుడు విజృంభించినప్పటికీ సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. దీంతో వర్షం పడుతుందనే ఆందోళనలో మొక్కజొన్న రైతులు పంటను కాపాడుకునేందుకు నానాతిప్పలు పడ్డారు. కల్లాల్లో ఉన్న పంట వర్షార్పణం అవుతుందనే ఆందోళనతో పట్టలు కప్పి పంటను కాపాడుకునేందుకు ఉరుకులుపరుగులు పెట్టారు.

నందిగామ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

నందిగామ టౌన్: నందిగామ పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. పట్టణంలోని ఒకటో వార్డు కుమ్మరి బజారులో మున్సిపల్‌నిధులు రూ.15.31లక్షలతో చేపట్టిన సిమెంట్‌రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి రూ.15కోట్ల వ్యయంతో డ్రైయిన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సీఎం రోడ్డును విస్తరణ చేపట్టామన్నారు. చందర్లపాడు రోడ్డు, రామన్నపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. గాంధీ సెంటర్ సుందరీకరణలో భాగంగా లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న నట్ అండ్ బోల్ట్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, గతంలో గాంధీసెంటర్‌లో ఉన్న జాతీయ, రాజకీయ నాయకుల విగ్రహాలను సైతం క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్‌మస్తాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు పాములపాటి రమేష్, కరి రవీంద్ర, గుడివాడ సాంబశివరావు, నల్లమల్లి మురళి, బండారు వెంకట్రావ్, షేక్ జాఫర్, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



సిమెంటు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు

సభాస్థలి పరిశీలన



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేటలో ఈనెల 24వ తేదీన జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించి పట్టణంలోని బలుసుపాడు సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్న సభాస్థలాన్ని డీసీపీ వేజెండ్ల అజిత బుధవారం పరిశీలించారు. సభాస్థలి, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. బలుసుపాడు సెంటర్‌వైపు వెళ్లే వాహనాలను ఎన్టీఆర్ సర్కిల్ నుంచి చెరువుబజారు మీదుగా, బలుసుపాడు సెంటర్ వైపు నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వైపు వెళ్లే వాహనాలను పాతపేట గడ్డ వైపు నుంచి చెరువుబజారు మీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ రమణమూర్తి, ఏసీపీ జనార్దన్‌నాయుడు, సీఐలు ఉన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతుత్సవాలు

నందిగామ టౌన్: స్థానిక భగవాన్ సత్యసాయి మందిరంలో బుధవారం సత్యసాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు మరువలేనివని కొనియాడారు. సత్యసాయి జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. సేవాసంస్థ ప్రతినిధులు అరుణకుమార్‌ను ఘనంగా సత్కరించారు. వాసుదేవరావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, మల్లికార్జునరావు, మారం అమరయ్య, సరికొండ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సత్యమ్మ ఆలయానికి రూ.9.89లక్షల ఆదాయం

నందిగామ: అంబారుపేట సత్యమ్మ ఆలయంలో షాపుల హక్కుల వేలం నిర్వహించారు. కొబ్బరికాయల విక్రయహక్కులు రూ.7లక్షలు, అమ్మవారికి సమర్పించే చీరల సేకరణ హక్కులు రూ.2.89 లక్షలు పలికినట్లు ఈవో ఫణికుమార్ తెలిపారు. ఆలయ చైర్మన్ ఆలోకం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేదాద్రిలో..

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద కాఫీ హోటల్ నడుపుకునే లైసెన్స్ హక్కుకు బుధవారం వేలం నిర్వహించారు. రూ.4.55లక్షలకు గ్రామానికి చెందిన మాగంటి రామకృష్ణ ఏడాది కాలానికి ఈ హక్కును పొందారని ఈవో జయప్రకాష్‌బాబు తెలిపారు. హరిదుర్గానాగేశ్వరరావు, కేడీసీసీ ప్రతినిధి రాంప్రసాద్ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు ఎంపీడీవోగా శ్రీహర్షసాయి

పెనుగంచిప్రోలు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ముంజి శ్రీహర్షసాయి నియమితులయ్యారు. ఆయన బుధవారం విధుల్లో చేరారు. గతంలో పనిచేసిన ఎస్వీ ప్రసాద్ పదోన్నతిపై వెళ్లగా ఆయన స్థానంలో శ్రీహర్షసాయి వచ్చారు. 2022 గ్రూప్‌-1లో ఉద్యోగం సాధించిన శ్రీహర్షసాయి మొదటి పోస్టింగ్‌గా పెనుగంచిప్రోలు వచ్చారు. ఎంపీడీవోను ఎంపీపీ గాంధీ, వైస్ ఎంపీపీ వాసు, ఎంఈఓ డి.రవీంద్ర, ఏఈ సుందరరామయ్య, హౌసింగ్ ఏఈ అప్పారావు, సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు.

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Ltd. [illegible]

జగ్గయ్యపేట
తేది.22-11-2023
రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్ & నోటరీ, సెల్: 98484 12920.
Enrolment Number: 1370/1987

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Ltd. [illegible]

జగ్గయ్యపేట
తేది.22-11-2023
రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్ & నోటరీ, సెల్: 98484 12920.
Enrolment Number: 1370/1987

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నందిగామ డివిజన్
79950 92114 (నందిగామ)
99122 20547 (జగ్గయ్యపేట)
Office mail : sakshiads@gmail.com